ఆర్‌బిఐ/2006-07/139

డిబిఒడి. నెం. ఎల్ఇజి. బిసి.32/09.07.005/2006-07

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు

(ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మినహాయించి)

ఆర్యా,

## వినియోగదారులకు అందించే సేవలు-పొదుపు ఖాతా దారులకు (వ్యక్తులకు) పాసుపుస్తకాలను జారీ చేయకపోవటం

పొదుపు బ్యాంకు ఖాతాదారులకు (వ్యక్తులకు) పాసుపుస్తకాలను జారీ చేసే ప్రక్రియను చాలా బ్యాంకులు నిలిపివేసినట్లుగా సీనియర్ సిటిజన్స్ సంఘాలు, వినియోగదారులనుండి మాకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ విధంగా బ్యాంకులు ఏకపక్ష నిర్ణయం తీసుకొని పాసుపుస్తకాల జారీని నిలుపుదల చేస్తున్నందువల్ల ఖాతా దారులకు తీవ్ర అసౌకర్యం కలుగున్నదని వారు ఆరోపిస్తున్నారు. మాచే జారీ చేయబడిన ఏప్రిల్ 10, 2004నాటి సర్క్యులర్ డిబిఒడి. నెం. ఎల్ఇజి. బిసి. 74/09.07.005/2004-05లో నిర్దేశించిన విధంగా పొదుపు బ్యాంకు ఖాతా దారులకు ప్రతినెలా ఖాతా నివేదికలను జారీ చేయవలసి ఉండగా, ఆ విధంగా చేయకుండా, మూడు నెలలకు ఒకసారి ఖాతా నివేదికలను అందజేస్తూన్నారని కూడా గమనించడం జరిగింది.

2. చిన్న ఖాతాదారులకు, పాసుపుస్తకం, వారి ఖాతాలకు సంబంధించిన లావాదేవీల తక్షణ గణనకు వీలు కల్పిస్తూ, క్లుప్తీకరించబడి, తమతో పాటు సులభంగా ఎక్కడికైనా తీసుకు పోగలిగేటట్లుగా ఉండి ఎన్నో విధాలుగా వారికి ప్రయోజనకరంగా ఉంటుందని ఈ సందర్భంగా సూచించడమైనది. నివేదికల వినియోగం వల్ల కొన్ని స్వతస్సిద్ధ సమస్యలు ఉన్నాయి. అవి:

- వీటిని క్రమబద్ధంగా ఎప్పటికప్పుడు ఫైలు చేయవలసి ఉంటుంది.
- గతంలో చివరిగా జారీ చేసిన నివేదికలో చూపిన ముగింపు నిల్వతో ప్రస్తుతం జారీ చేస్తున్న నివేదిక ప్రారంభనిల్వ సరిసమానంగా ఉండేటట్లుగా చూసుకోవాలి.
- తపాలా బట్వాడాలో నివేదికలు అందకుండా పోవడమనేది అసాధారణం కాని విషయం. తత్ఫలితంగా నకలు నివేదికలను పొందటంచాలా అసౌకర్యంతోనూ ఖర్చుతోనూ కూడుకొన్న అంశం.
- రెండు నివేదికల మధ్య విరామంలో ఎ.టి.ఎం స్లిప్పుల లావాదేవీలు ఉన్నట్లయితే, మొత్తం రికార్డు అందుబాటులో ఉండకపోవడం వల్ల సమస్యలకు తృప్తికరమైన పరిష్కారాన్ని సూచించలేవు.
- అసంఖ్యాకంగా ఉన్న చిన్న తరహా ఖాతాదారులకు కంప్యూటర్/ఇంటర్‌నెట్ మొ॥ సౌకర్యాలు అందుబాటులో ఉండవు. అటువంటి సందర్భాలలో పాసుపుస్తకాలు జారీ చేయకపోవడం అనేవి చిన్నతరహా వినియోగదారులు పరోక్షంగా బ్యాంకులకు దూరం కావడానికి దోహదం చేస్తుంది.

**3. కాబట్టి, బ్యాంకులలో పొదుపు బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తున్న ఖాతాదారులందరికీ (వ్యక్తులు)** బ్యాంకులు, పాసుపుస్తకాలను పొందే సౌకర్యాన్ని కల్పించవలసిందిగా సూచించడమైంది. ఖాతాకు సంబంధించిన నివేదికలను వారికి పంపే సౌకర్యాన్ని బ్యాంకు కల్పిస్తున్నప్పుడు, వినియోగదారు, ఖాతా నివేదికలను పొందడానికి ఆసక్తి చూపిన పక్షంలో, మాచే ఏప్రిల్ 10, 2004న జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి. నెం. ఎల్ ఇజి. బిసి. 74/09.07.005/2004.05లో నిర్దేశించిన విధంగా బ్యాంకులు తమ ఖాతాదారులకు నెలవారీగా ఖాతా నివేదికలను జారీ చేయాలి. ఈ విధంగా పాసుపుస్తకాలు లేదా నివేదికలు జారీ చేయడానికి వినియోగదారులనుండి ఎటువంటి రుసుము వసూలు చేయరాదు.

**4.** ఈ లేఖ అందినట్లు తెలుపవలసిందిగా కోరుతున్నాము.

మీ విశ్వాస పాత్రుడు

(ప్రశాంత్ శరణ్ )

ఛీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి